www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 21 | మంగళవారం | 20 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

ప్రైవేటు కళాశాలలో భద్రతా..ఎంత?




3

# వామ్మో మహమ్మారి మళ్లీ వచ్చేసింది

- భారత్‌లో కొత్తగా ఎన్ని కేసులు 257 నమోదు
- స్వల్ప తీవ్రతతో పరిస్థితి అదుపులో ఉంది
- కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రల్లో యాక్టీవ్ కేసులు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : 2020లో భారత్‌లోకి అడుగుపెట్టిన కరోనా మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేసింది. ఈ మాయ రోగం కారణంగా ఎంతో మంది ప్రాణాల వదిలారు. దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ఇది తీవ్ర ప్రభావాన్ని చూపింది. దీనికి వ్యాక్సిన్ కనుగొన్న తర్వాత దేశంలో కేసులు తగ్గుముఖం పట్టి సాధారణ స్థితికి వచ్చాయి. ఇక ఈ మహమ్మారి నుంచి పూర్తిగా బయటపడి తేరుకుంటున్న తరుణంలో మరోసారి దేశంలో ఈ కేసులు నమోదవుతున్నట్టు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో 257 కోవిడ్ కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ కేసులు స్వల్ప తీవ్రతతో ఉన్నాయని, పరిస్థితి అదుపులో ఉందని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేంద్రం స్పష్టం చేసింది. గత కొన్ని వారాలుగా సింగపూర్, హాంకాంగ్‌లోనూ కరోనా కేసులు నమోదవుతున్నాయని ఈ నేపథ్యంలో తాము అప్రమత్తమయ్యామని కేంద్రం ఆరోగ్యశాఖ తెలిపింది. కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకారం చూసుకుంటే ఈ నెల 12 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు 164 కొత్త కేసులు నమోదయినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రల్లో యాక్టీవ్ కేసులు పెరుగుతున్నట్టు తెలుస్తోంది. కేరళ రాష్ట్రంలో గత వారంలో రోజుల్లో 69 కొత్త కేసులు నమోదు కాగా. మహారాష్ట్రలో 44, తమిళనాడులో 34 కేసులు రిజిస్టర్ అయినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటనలో తెలిపింది.



## బైడెన్ ఆరోగ్య పరిస్థితిపై ప్రధానిఆందోళన


తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రొస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఆయన ఎముకలకు క్యాన్సర్ కణాలు వ్యాపించాయని నిర్ధారణ అయింది. ఈ మేరకు బైడెన్ కార్యాలయం తాజాగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో బైడెన్ ఆరోగ్య పరిస్థితిపై 2లో..

## మరో పాక్ గూఢచారి నెట్‌వర్క్ గుట్టురట్టు



తొలిఅడుగు, చండీగఢ్: పాకిస్థాన్‌కు రహస్యాలు చేరవేసే మరో గూఢచార నెట్‌వర్క్ గుట్టు రట్టయ్యింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు కీలక సమాచారాన్ని లీక్ చేసిన ఇద్దరిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను గురుదాస్పూర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్, 2లో..

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వారం పాటు వర్షాలు



తొలిఅడుగు,అమరావతి : రాగల 2 నుంచి 3 రోజులలో దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కోమెరిన్ ప్రదేశంలోని మరికొన్ని ప్రాంతాలు, దక్షిణ, చమధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. అంతేగాక పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానికి అనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో సగటు సముద్రమట్టానికి 1.5 నుండి 5.8 కిలోమీటర్ల మధ్యలో ఉపరితల చక్రవాక ఆవర్తనం కొనసాగుతుంది.

వచ్చే వారం రోజుల పాటు ఆంధ్రాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ వాతావరణం కేంద్ర వెల్లడించింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు చాన్స్ ఉందని అంచనా వేసింది. 2లో..

## ఇక మహిళా ఫైర్‌ఫైటర్లు



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖలో మహిళా సిబ్బంది నియామకానికి కసరత్తు ప్రారంభమైంది. పోలీస్ నియామకాల మాదిరిగానే అగ్నిమాపక శాఖ పోస్టుల భర్తీలోనూ మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ మేరకు అగ్నిమాపక శాఖ అధికారులు తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీనికి ఆమోదం లభిస్తే... వచ్చే నోటిఫికేషన్ నుంచి అగ్నిమాపక శాఖ నియామకాల్లో మహిళలకు రిజర్వేషన్ అమల్లోకి రానుంది. అగ్నిమాపక శాఖలో విధులు నిర్వర్తించాలంటే శారీరక దృఢత్వంతోపాటు కఠినమైన 2లో..



## భారత్ ఏమైనా ధర్మసత్రమా?

శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న

తొలిఅడుగు, న్యూఢిల్లీ : "ప్రపంచంలోని శరణార్థుల ందరికీ ఆశ్రయం కల్పించడానికి భారతదేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు," 2లో..

## పౌరుషం కలిగిన నాయకురాలు ఇందిరాగాంధీ

- ఇందిరాగాంధీ వంటి నాయకురాలి అవసరాన్ని ప్రజలు గుర్తించాలి
- ఈ రాజ్యమే ఇందిరమ్మ రాజ్యం
- తెలంగాణ ప్రభుత్వంపై కొందరు కుట్రలు చేస్తున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తొలిఅడుగు, హైదరాబాద్ : పహల్గామ్‌లో ఉగ్రదాడి అనంతరం తదితర పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. పౌరుషం కలిగిన నాయకురాలు ఇందిరాగాంధీ అని.. పేర్కొన్నారు.. పాకిస్తాన్‌తో తాజా యుద్ధం నేపథ్యంలో 50 ఏళ్ల తర్వాత కూడా ఇందిరాగాంధీ వంటి నాయకురాలి అవసరాన్ని ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. ఈ రాజ్యమే ఇందిరమ్మ రాజ్యమంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై కొందరు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. సోషల్ మీడియా ద్వారా విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కానీ నిజాలు ఆలస్యంగా అయినా ప్రజలు తెలుసుకుంటారన్నారు. సన్నబియ్యం తీసుకుంటున్న ఆడబిడ్డలు, ఉద్యోగాలు పొందిన యువత ఈ ప్రభుత్వానికి అండగా ఉంటారని సీఎం అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు వ్యాఖ్యలు చేశారు. కడుపు నిండా విషం పెట్టుకుని రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని.. వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2లో..

## జైశంకర్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు



2లో..

తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ విమర్శల పర్వం కొనసాగుతోంది.

# బైడెన్ ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని ఆందోళన

మొదటిపేజీ తరువాయి పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం తాజాగా స్పందించారు. బైడెన్ ఆరోగ్యం పట్ల ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. 'అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఆరోగ్య పరిస్థితి గురించి విని ఆందోళన చెందాను. ఆయన త్వరగా, పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. బైడెన్‌కు ప్రోస్టేట్ క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. మూత్ర సంబంధ లక్షణాలు కనిపించడంతో నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఈ వ్యాధి బయటపడినట్లు పేర్కొంది. ఈ క్యాన్సర్ తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపింది. దీనికి సంబంధించి చికిత్స అందించే విషయమై ఆయన కుటుంబ సభ్యులు వైద్యులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించింది. మరోవైపు బైడెన్ అనారోగ్యంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. బైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు తెలిసి తాను, మెలానియా చాలా బాధపడ్డామని, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బైడెన్ కుటుంబానికి తాము అండగా ఉంటామని అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బైడెన్ పోరాట యోధుడని, క్యాన్సర్‌ను ఆయన ధైర్యంగా ఎదుర్కొంటారని చెప్పారు.

# భారత్ ఏమైనా ధర్మసత్రమా?

మొదటిపేజీ తరువాయి అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిది అని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణార్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది. దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు – వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. పిటిషనర్ వాదనలపై జస్టిస్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రం కాదు" అని వ్యాఖ్యానించారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు



కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది. తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

# మరో పాక్ గూఢచారి నెట్‌వర్క్ గుట్టురట్టు

కరణ్‌బీర్ సింగ్‌గా గుర్తించారు. 19 నుంచి 20 ఏళ్ల వయస్సున్న ఇద్దరు యువకులు ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలతోపాటు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్‌లో సైనిక దళాల కదలికలు, కీలకమైన వ్యూహాత్మక ప్రదేశాల సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకు అందించారని పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ గౌరవ్ యాదవ్ తెలిపారు. నిఘా సంస్థల సమాచారం ఆధారంగా వారి మొబైల్ ఫోన్లు పరిశీలించగా పాక్‌కు గూఢచర్యం వహిస్తున్నట్లుగా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. కాగా, మూడు మొబైల్ ఫోన్లు, ఎనిమిది లైవ్ కార్ట్రిడ్జ్‌లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. వారి బ్యాంకు ఖాతాలకు లక్ష బదిలీ అయ్యిందని బోర్డర్ రేంజ్ డీఐజీ సతీందర్ సింగ్ చెప్పారు. గత 20 రోజులుగా పాకిస్థాన్‌కు రహస్య సమాచారాన్ని వారు లీక్ చేస్తున్నారని ఆరోపించారు. గురుదాస్‌పూర్ పోలీసులు దీనిని ఛేదించారని తెలిపారు. నిందితులైన యువకులు డ్రగ్స్‌కు బానిస అయ్యారని అన్నారు. అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలిసే అవకాశమున్నదని వెల్లడించారు.

# ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వారం పాటు వర్షాలు

మొదటిపేజీ తరువాయి ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వర్షాల సమయంలో 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.ఇక ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి ఉపరితల ఆవర్తనం, దక్షిణ కోస్తాంధ్ర తీరం రాయలసీమ మీదుగా ఉత్తర అంతర్గత కర్ణాటక వరకు సగటు సముద్రమట్టానికి 1.5 నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో.. సోమవారం, మంగళవారం, బుధవారం తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాగల మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. సోమవారం తెలంగాణలోని వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం తెలంగాణలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఈ 11 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# పౌరుషం కలిగిన నాయకురాలు ఇందిరాగాంధీ


మొదటిపేజీ తరువాయి ఎవరు ఎలాంటి విష ప్రచారం చేసినా..ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారంటూ సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రతిఊరులో ఒకరిద్దరు సన్నాసులు ఉన్నంతమాత్రాన ఊరు పాడవుతుందా? అని ప్రశ్నించారు. నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని.. పాలమూరు, నల్లమల అంటే తనకు ఎంతో గౌరవం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చారు.. ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర గతపాలకులది అని సీఎం రేవంత్ అన్నారు. మహిళలే ఆర్టీసీ బస్సుల అద్దెకు తిప్పుకునేలా చేశామని.. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళలు అదానీలతో పోటీపడుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. మహిళాసంఘాలను బంక్‌లకు యజమానులను చేశామన్నారు. 2029లోపు కోటిమందిమహిళలు కోటీశ్వరులు కావడమే



లక్ష్యమన్నారు. తొలి ఏడాదిలోనే లక్షా 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. విద్యకు అత్యధిక ప్రాధాన్యతఇస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతల విషయంలో తెలంగాణ నెంబర్‌వన్.. పన్నుల వసూళ్లలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉంది.. పరిపాలనలో కూడా పాలమూరు బిడ్డలు నెంబర్‌వన్.. అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# జైశంకర్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు





మొదటిపేజీ తరువాయి

ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడానికి ముందే కేంద్రం ఆ సమాచారాన్ని పాక్‌కు తెలియజేయడం తప్పిదమే కాకుండా నేరమని అన్నారు. "విదేశాంగ మంత్రి నిశ్శబ్దం కేవలం సమాచారాన్ని వెల్లడించడం కాదు, అది విపత్కరం" అని రాహుల్ గాంధీ తాజా ట్వీట్‌లో పేర్కొన్నారు. గతంలో అడిగిన ప్రశ్ననే మళ్లీ అడుగుతున్నానని, పాకిస్థాన్‌కు ముందుగానే సమాచారం తెలిసినందు వల్ల మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? ఇది తప్పిదం కాదు, నేరం. దేశానికి నిజం తెలియాలని ఆ ట్వీట్‌లో విదేశాంగ మంత్రిని రాహుల్ ప్రశ్నించారు. రాహుల్ విమర్శలపై బీజేపీ వెంటనే స్పందించింది. మంత్రి వ్యాఖ్యలను విపక్ష నేత వక్రీకరిస్తున్నారని, ఆయన ఇలాంటి ప్రశ్నలు వేస్తున్న సమయం చూస్తే దురుద్దేశంతోనే ఆరోపణలు చేస్తున్నారనే విషయం అవగతమవుతోందని తప్పుపట్టింది. జైశంకర్ మీడియాతో మాట్లాడినప్పటి వీడియోను రాహుల్ గాంధీ గత శనివారం నాడు షేర్ చేశారు. "ఆపరేషన్ ప్రారంభంలో పాకిస్థాన్‌కు మెసేజ్ పంపాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద దాడి చేస్తామే కానీ మిలిటరీ మీద కాదని చెప్పాం. అందువల్ల మిలిటరీ ఈ విషయంలో జోక్యానికి దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. అయితే మంచి మాటలు చెవికెక్కని విధానాన్నే వాళ్లు ఎంచుకున్నారు" అని చెబుతున్నట్టుగా ఉన్న వీడియోను రాహుల్ షేర్ చేశారు. దాడికి ముందే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం నేరమని, భారత ప్రభుత్వం ఈ పని చేసిన విషయాన్ని విదేశాంగ మంత్రి బహిరంగంగానే అంగీకరించారని రాహుల్ పేర్కొన్నారు. ఫలితంగా ఎన్ని విమానాలను భారత్ కోల్పోయిందో చెప్పాలని ప్రశ్నించారు.

# ఇక.. మహిళా ఫైర్‌ఫైటర్లు

మొదటిపేజీ తరువాయి ఫిట్‌నెస్ పరీక్షలు పాస్ కావాలి.. దీన్ని దృష్టిలో పెట్టుకొని అగ్నిమాపక శాఖలో మహిళా సిబ్బందిని నియమించడం లేదు. అయితే ఇతర దేశాలు, రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసిన తెలంగాణ అగ్నిమాపక శాఖ అధికారులు.. ఫైర్‌ఫైటర్లుగా మహిళలకూ అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి నివేదించారు. ఇప్పటి వరకు తమిళనాడు, మహారాష్ట్రల్లోని అగ్నిమాపక శాఖల్లో మాత్రమే మహిళా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ముంబై అగ్నిమాపక శాఖలో మహిళా సిబ్బంది నియామకం కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2019లో తమిళనాడు ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా నియామక ప్రక్రియ చేపట్టగా.. వందలాది మంది శిక్షణ పొంది అగ్నిమాపక శాఖలో చేరారు. ఆ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాల్ని అధ్యయనం చేసిన తెలంగాణ అగ్నిమాపక శాఖ అధికారులు.. ఇక్కడ కూడా మహిళా సిబ్బంది నియామకం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.



"అగ్నిమాపక శాఖలో మహిళా సిబ్బంది నియామకానికి కసరత్తు జరుగుతోంది. ప్రభుత్వం అనుమతిస్తే రాష్ట్రంలోనూ మహిళలకు రిజర్వేషన్ కల్పించి, నియామకాలు చేపడతాం" అని అగ్నిమాపక శాఖ డీజీ వై.నాగిరెడ్డి తెలిపారు. మహిళా సిబ్బంది నియామకంతోపాటు మరికొన్ని ప్రతిపాదనలను అగ్నిమాపక శాఖ ప్రభుత్వానికి అందజేసింది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం హై రైజ్ బిల్డింగ్స్‌కు మాత్రమే అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పనిసరి కాగా.. ఇకపై నాన్ హై రైజ్ బిల్డింగ్‌లో నిర్వహించే వ్యాపార సంస్థలకూ దీన్ని వర్తింపజేయాలని ప్రతిపాదించింది. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న చిన్న గోదాంలు, పరిశ్రమలు, ఫర్నిచర్ తయారీ యూనిట్లు నాన్ హై రైజ్ బిల్డింగ్స్‌లో ఉన్నా అగ్నిమాపక శాఖ అనుమతి పొందేలా చట్ట సవరణ చేయాలని కోరింది.

- విచ్చలవిడిగా పాఠశాలలు, కళాశాలలు
- భవనాలకు అనుమతులు లేవు కళాశాలలకు అనుమతులుండవు!
- కార్పోరేట్ కళాశాలల్లో నిబంధనలకు అనుగుణంగా లేని వసతులు
- ఫైర్ సేఫ్టీలు ఏర్పాటు చేయని వైనం
- పట్టించుకోని అధికారులు
- తనిఖీలు శూన్యం అధికారుల అలసత్వమే కారణమా..!




# ప్రైవేటు కళాశాలలో భద్రతా ఎంత..?



- శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల వినయ్ రెడ్డి



## - ఫైర్ సేఫ్టీ లేని కళాశాలలను వెంటనే సీజ్ చెయ్యాలి

**తొలిఅడుగు / మాదాపూర్ :** మహానగరంలో అగ్నిప్రమాదాలు సర్వ సాధారణంగా మారాయి. అనునిత్యం ఎక్కడో ఓ చోట ఫైర్ యాక్సిడెంట్స్ జరుగుతూనే ఉన్నాయి. ఆయా సంస్థ లు, కంపెనీల నిర్లక్ష్యం, ప్రజల అల స త్వం, ఫైర్ సేఫ్టీ, జీహెచ్ఎంసీ అధికా రులు చూసీచూడనట్టు గా వ్యవహరిస్తుండడంతో ఈ ప్రమాదాలు షరామా మూలుగా మారాయి. విద్యుదాఘాతం, మానవ తప్పిదాలు, సాంకేతిక లోపాల తోనే ప్రమా దాలు చోటుచేసుకుంటున్నాయని అంటున్నారు అధికారులు. మే నెలలోనే నగరంలో భారీ ఎత్తున అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. చందానగర్లో రెండు షోరూంలు అగ్నికి ఆహుతి అయిన ఘటన మరవక ముందే ఆదివారం తెల్లవారుజామున పాతబస్తీలో జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది అగ్నికి ఆహుతి అయ్యారు. ఇలాంటి ఘటనలు నిత్యం ఎదో ఒకచోట జరుగుతున్న కళాశాలలో, పాఠశాలలో ఫైర్ సేఫ్టీ ఉందా అని అనుమానాలు సామాన్యం గానే వస్తున్నాయి. ఇక మాదపూర్ లోని ప్రైవేట్ కళాశాలల విషయానికి వస్తే, చదువును ఆశగా చూపి పేదోడిని ఆకర్షించి...అడ్మిషన్లు చేయించుకుంటూ సొమ్ము చేసుకునే పనిలో కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలలు ఎగబడి మరీ పోటీ పడుతుంటాయి. విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తాయి. కనీస వసతులు లేకపోయినా అందమైన హోర్డింగ్ లు, ప్రకటనలతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంటాయి. విద్యార్థులు చేరినప్పటి నుంచి మొదలు ఫీజుల మోతను నెత్తిన ఎత్తుతారు. ప్రతీ దానికి ఏదో సాకుతో ఫీజులను వసూలు చేస్తారు. ఇంత వరకు బాగానే ఉన్న విద్యాసంస్థల్లో మాత్రం పాటించాల్సిన, ఏర్పాటు చేయాల్సిన మౌళిక సదుపాయాలు మాత్రం ఏర్పాటు చేయడంలో అంతులేని నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లో దాదాపు 200లకు పైగా జూనియర్ కళాశాలలు, అలాగే 60 నుండి 80 వరకు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వీదికో పాఠశాల నడుపుతూ ఎల్ కే జీ నుంచే వేలల్లో ఫీజులు గుంజుతున్నప్పటికీ కనీస సౌకర్యాలు లేక వెక్కిరిస్తున్నాయి. ఇదిలా ఉంటే మరెన్నో విద్యా సంస్థలకు అసలు ప్రభుత్వ గుర్తింపే లేదు. ప్రభుత్వ గుర్తింపు లేకుండానే యదేచ్చగా తమ విద్యా దందాను సాగిస్తున్నారు. మరికొన్ని విద్యా సంస్థలు బహుళ అంతస్తుల భవనాల్లో నిర్వహిస్తున్నారు. అలాగే జనావాసాల్లోను పాఠశాలలు కొనసాగిస్తూ ఫీజుల రూపంలో డబ్బే లక్ష్యంగా వారి ఆరాటం ఎక్కువైంది. అయితే ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మాత్రం మొక్కుబడిగా సౌకర్యాలు కల్పిస్తూ చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**- విచ్చలవిడిగా పాఠశాలలు, కళాశాలలు...!**

ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు రోజు రోజుకు విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. వందల సంఖ్యలో ఉన్నప్పటికీ వీటి పై పూర్తి పర్యవేక్షణ కరువైంది. దీంతో ప్రైవేటు విద్యా సంస్థల వారికి ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలల పట్ల పర్యవేక్షణ చేయాల్సిన ఆయా సంబందిత ఎంఈవో, డీఐఈవోలు పూర్తిగా చేతులెత్తేశారు. ఇదిలా ఉంటే ఇంటర్మీడియట్ కళాశాలలు సైతం పెరిగిపో తున్నాయి. ఒక్క పర్మిషన్ కోడ్ తో పదుల సంఖ్యలో బ్రాంచిలు నడుపుతున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. డీఐఈవో సైతం ఎటువంటి పర్యవేక్షణ చేపట్టడం లేదు. చేసేదేమి లేక విద్యార్థులు ఇరుకు గదుల్లో... పాఠాలు వినక తప్పడం లేదు. విశాలమైన ప్రదేశం ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు ఆటల కోసం మైదానం తదితర వసతులు కల్పించాల్సి ఉన్నా అటువంటివి ఏమీ లేవు. ఎటువంటి శారీరక దారుడ్యానికి సంబందిచిన క్రీడలకు అవకాశమే లేకుండా పాఠశాలలు కొనసాగుతున్నాయి.

**- అసలు భవనాలకు అనుమతులు లేవు కళాశాలలకు అనుమతులుండవు!**

ప్రభుత్వం సూచించిన నిబందనలకు అనుగుణంగా ఉండాల్సిన విద్యా సంస్థలు పూర్తి భిన్నంగా ఉన్నాయి. సొంత భవనాల్లో ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అద్దె భవనాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. అద్దె భవనాలు కొన్ని ఉంటే..అసలు అనుమతులు లేకుండా మరెన్నో విద్యా సంస్థలు కొనసాగుతున్నాయి. అసలు అయ్యప్ప సొసైటీలో 100 కి 100 శాతం అనుమతి లేని భవనాలలో కుప్పల తెప్పలగా ప్రైవేటు కళాశాలలున్నాయి. ఇక్కడ ఒక కోడ్ మీద ఒక క్యాంపస్ ఉంటే కోడ్ లేని కళాశాలలు 100 ఉంటాయి. అయినప్పటికీ వీటి పై ఏ అధికారులు పట్టించుకోరు. నిబందనలకు అనుగుణంగా ఉండేలా చూడాల్సిన అధికార యంత్రాంగం ఎటూ కదలకుండా ఉండిపోతుంది. దీంతో అధికారులను ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు ఏమైనా లోపాయికారి ఒప్పందం జరిగిందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**- ఫైర్ సేఫ్టీ ఎవరికి పట్టదా..?**

నగరంలోనిచాలా షాపింగ్ మాల్స్, స్కూల్స్, హాస్పటల్స్, థియేట ర్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు గాలికి వదిలేశారన్న ఆరోపణలున్నాయి. పేరు కు మాత్రమే వీటిని ఏర్పాటు చేస్తు న్నారే కానీ ప్రమా దాలు జరిగితే ఒక్క టి కూడా పనిచేయడం లేదన్నది చాలా సందర్భాల్లోనూ వెల్లడయింది. ఇటీవల చందానగర్లో జరిగిన అగ్నిప్రమాదం సమయంలో ఫైర్ సేఫ్టీ పైప్ లైన్ ఓపెన్ చేసేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోయింది. ఫైర్ సేఫ్టీ వస్తువులు చాలా చోట్ల అలంకార ప్రాయంగా మారుతున్నాయి. చాలా అపార్ట్మెంట్ల లోనూ ఇదే పరిస్థితి కనిపి స్తోంది. ఇదే వైనం లాడ్జీలు, రెస్టారెంట్ల లోనూ కనిపిస్తుంది. ప్రమాదాలు జరిగి న సమయంలో నానా హడావిడి చేసే అధికారులు ఆ తర్వాత నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఎక్కువగా నగరంలో విద్యాసంస్థలు ఉన్నాయి. అయితే ఎక్కువ సంఖ్యలో పాఠశాలకు అటు కళాశాలలకు వచ్చే విద్యార్థులు ఉంటారు. అటువంటప్పుడు ఆయా భవనాల్లో ఖచ్చితంగా ఫైర్ సేఫ్టీలను ఏర్పాటు చేయాలి కానీ ఏ ఒక్క కళాశాలలో అవి ఉండవు. ఒకవేళ ఉన్నా అసలు అవి పనిచెస్తాయో కూడా తెలియదు అంతటి మొద్దు నిద్రలో ఉన్నారు. ఏడాదికి ఒకసారి మాత్రం ఫైర్ సేఫ్టీ పేరిట రెన్యూవల్ అనుమతులు తీసుకుంటారు. వాటికి సంబంధిత అధికారులు నిబందనల మేరకు డబ్బులు తీసుకొని రెన్యూవల్ చేస్తారు. కాగితాల్లో ఉన్న ఆ ఫైర్ సేఫ్టీ మాత్రం మెజారిటీ పాఠశాలలో కానీ కళాశాలల్లో కానీ ఉండదు. ఉన్నా ఒకవేళ అవి పని చేసే దశలో ఉన్నావో లేవో తెలియని పరిస్థితి. అయినప్పటికీ అధికారులు వీటిపై పర్యవేక్షణ చేపట్టిన దాఖలాలు మాత్రం లేవు.




**- పట్టించుకోని అధికారులు..!**

నగరంలో ఏదో మూలన అగ్ని ప్రమాదాలు సంబవిస్తున్నాయి. పది రోజుల వ్యవధిలో హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంబవించాయి. చందానగర్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే పలు షోరూంలోనూ ఫైర్ సేఫ్టీలు పి చేయకపోవడంతో మంటలు వ్యాపించి ఆస్తి నష్టం కలిగించిన సంగతి తెలిసిందే. అదే విధంగా పాతబస్తీ, చర్లపల్లి ప్రాంతాల్లో జరిగిమ అగ్ని ప్రమాదం వల్ల కూడా ప్రాణ నష్టం జరిగిన ఘటనలు కలవర పెడుతున్నాయి. ఇటువంటి తరుణంలో ఎక్కువ సంఖ్యలో ఒకే ప్రదేశంలో ఉండే ప్రాంతం పాఠశాలలు, కళాశాలలు అటువంటి విద్యా సంస్థల్లో ఫైర్ సేఫ్టీలు అందుబాటులో ఉండకపోతే విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నట్లుగానే బావించాల్సి వస్తుంది.

**- తనిఖీలు శూన్యం**
**అధికారుల అలసత్వమే కారణమా..!**
**- శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు**
**నంద్యాల వినయ్ రెడ్డి**

ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను తనిఖీలు చేయాల్సిన అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేస్తు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు విద్యా సంస్థలకు కొమ్ముకాస్తూ కావాలనే పర్యవేక్షణ చేయడం లేదని చేసినా అన్ని వసతులు ఉన్నట్లుగా సమర్థిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపైనా ప్రతీ పాఠశాలలో ఫైర్ సేఫ్టీలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలి. ఓ వైపు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే మరో వైపు ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు అదనపు ఫీజులు పెంచుకోవడానికి అనుమతి కావాలని ప్రభుత్వ పెద్దలను కలవడం విస్మయానికి గురి చేస్తుంది. విద్యార్థుల ప్రాణాలతో రక్షణ లేని భవంతుల్లో కొనసాగుతున్న పాఠశాలలు, కళాశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి కళాశాలను, పాఠశాల లను వెంటనే సీజ్ చెయ్యాలని లేకపోతే అధికారులే కావాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారికి అండగా నిలుస్తున్నారని భావించకతప్పదని పేర్కొంటున్నారు. నగరంలో జరుగుతున్న పరిణా మాల దృష్ట్యా విద్యా కమీషన్, అటు ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థలకు పటిష్టమైన నిబందనలు పాటించేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అంటున్నారు నంద్యాల వినయ్ రెడ్డి.




## సింధూర్ ఆపరేషన్ విజయవంతం మార్కాపురంలో తిరంగ్ ర్యాలీ ఘనంగా నిర్వహణ





తొలిఅడుగు, ప్రకాశం జిల్లా, మే 19 :మార్కాపురంలో సింధూర్ ఆపరేషన్ విజయవంతమైన నేపథ్యంలో పట్టణంలో జాతీయ గౌరవాన్ని చాటుతూ తిరంగ్ ర్యాలీని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ మార్కాపురం నాలుగు మాడ వీధుల మధ్య జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో గర్జించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, "దేశ రక్షణ కోసం మన సైన్యం నిర్వహించిన సింధూర్ ఆపరేషన్ దేశ గర్వకారణం. ఈ విజయం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకం. దేశానికి సేవ చేయాలన్న తపన ప్రతి యువతలో ఉండాలి" అని అన్నారు.

## బిజీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



తొలిఅడుగు, జనగామ, మే19 : జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో 20-05-2025 మంగళవారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక జనగామ పట్టణంలోని 14 వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీలోని గవర్నమెంట్ స్కూల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది..కావున ఇట్టి అవకాశాన్ని జనగామ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని మనవి జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## గొర్రెలు మేతి చెందిన వారికి భరోసా ఇస్తాం : ప్రభుత్వ విప్



తొలిఅడుగు, ధర్మపురి, మే 19 : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల, బొమ్మిరెడ్డిపల్లి గొర్రెలు మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందిస్తామని భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ధర్మారం మండలం బొమ్మారెడ్డి పల్లె గ్రామానికి చెందిన చెందిన కొమ్మ రాజేశం,కొమ్మ కనుకయ్య,సమ్మెట కొమురయ్య, రేచవేణి మల్లేశం,దాడి నాగయ్యలకు చెందిన సుమారు 6వందల గొర్రెలను గ్రామ శివారులో మేతకు తీసుకెళ్లగా ప్రమాదవశాత్తూ విషపు ఆహారం తిని సోమవారం సాయంత్రం వరకు 102 గొర్రెలు మృతి చెందగా మృతిచెన్న గొర్రెలు సుమారు 15 లక్షల పైచిలుక ఉన్నందున ప్రభుత్వం ద్వారా వెంటనే అతిశయం అందే విధంగా బాధిత కుటుంబాలకు అందియాలని ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ గారు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు విషయం చెప్పి లేఖ రాసి పంపడం జరిగింది, అట్టి లేఖను బాధితుల తరఫున కలెక్టర్ గారికి విన్నవించిన గొర్ల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, యాదవ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, తదితరులు ఉన్నారు.

## విధి నిర్వహణలో మృతి చెందిన 108 సిబ్బంది నవీన్

తొలిఅడుగు, గజ్వేల్, మే 19 : 108 అంబులెన్స్ లో ఇఎంటీ గా చేస్తున్నాన నవీన్ ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఐదు లక్షల చెక్కు మంజూరు ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి 108 అంబులెన్స్ లో ఇఎంటీ గా పనిచేస్తూ ఫిబ్రవరి 17 న బోయిన నవీన్ మరణించడం జరిగింది. తెలంగాణ 108 స్టేట్ హెచ్ ర్ హెడ బీ కిరణ్ కిషోర్ గారు తెలిపిన వివరాల ప్రకారం విధి నిర్వహణలో భాగంగా ఏ ఉద్యోగస్తుడైన ప్రాణాలు కోల్పోతే వారికి ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ నుండి బాధిత కుటుంబాలకు కంపెనీ నుంచి 5 లక్షల రూపాయలను ఇస్తుందని అన్నారు ఈ అమౌంట్ ను ఉద్యోగస్తుల నామినీకి అందజేస్తామని తెలిపారు ఇటీవల కాలంలో మరణించిన 108 ఈ ఏంటీ గా పనిచేసిన బోయిన నవీన్ కుటుంబానికి అండగా నిలిచి ఇట్టి అమౌంట్ కు సంబంధించిన చెక్కును స్టేట్ హెడ్ బీ. సుధాకర్ ఎచ్ హెడ్ బీ. కిరణ్ కిషోర్ గారి చేతుల మీదుగా ఈ రోజు సంస్థ ముఖ్య



కార్యాలయంలో బోయిన నవీన్ కుటుంబ సభ్యులకు 5 లక్షల చెక్కును అందజేయడం జరిగింది. కంపెనీ వారికి బోయిన నవీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జమ్మికుంట సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య యువజన సంఘం

తొలిఅడుగు, జమ్మికుంట,మే 19 : జమ్మికుంట పట్టణ సీఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం. అధ్యక్షులు తంగళ్లపల్లి శ్యామ్ కిషోర్.కోశాధికారి ఎక్కటి సంతోష్. ఉపాధ్యక్షులు పెద్ది సంతోష్. యాద శ్రీధర్. కార్యదర్శి పబ్బతి రాకేష్. మాజేటి వెంకటేష్ కమిటీ మెంబర్స్ కలిసి సన్మానించడం జరిగింది. రానున్న రోజుల్లో ఆర్యవైశ్య యువజన సంఘం సోషల్ ఆక్టివిటీలో సేవభావం తో ముందుంటుందని తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.



## పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేనివి



తొలిఅడుగు, బూర్గంపాడు, మే 19 : బూర్గంపాడు మండలం కమిటీ ఆధ్వర్యంలో సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పిస్తూ జోహార్ కామ్రేడ్ సుందరయ్య మీ ఆశయాలను సాధిస్తాం అంటూ నినాదాలు చేస్తూ సుందరయ్య ఫోటోకు పూలదండ ఏసి జోహార్లు అర్పించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... సుందరయ్య గురించి ఎంత చెప్పిన తీరని లోటు అని అన్నారు. సొంత గ్రామంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు భూమి లేని పేదలకు భూమిని పంచాలని కూలీ రేట్లు పెంచాల అని పట్టుపట్టారు. రేట్లు పెంచితే తర్వాత భూమిని పంచాలని వారు డిమాండ్ చేస్తారని వాదన భూస్వాముల నుంచి వచ్చిందని కానీ ఆయన కూలి పెంపు పోరాటం చేసి ఆ తర్వాత భూమి పంపిణీ కోసం కూడా తిరుగుబాటు చేశాడన్నారు. సమానత్వం కోసం జరిగిన ఈ పోరాటంలో ఆయన దళితులతో నూ. వెనకబడిన కులాలతో కలిసి నిలబడ్డాడన్నారు. కులానికి చిహ్నమైన పేరుతో తన పేరులో సుందర రామ్ రెడ్డి అనే పేరును తొలగించుకొని సుందరయ్యగా మారాడని గుర్తు చేశారు. జాతీయో ఉద్యమంలో పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణలో 1946 నుంచి 51 వరకు జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య నాయకత్వం వహించాడని రజాకార్ల అమానషం భూస్వాముల ఆకృత్యాలు వేధింపులు విసిగిపోయిన పల్లె ప్రజలు కమ్యూనిస్టులతో కలిసి కదం తొక్కడం లో రజాకార్లు భూస్వాములు పెత్తందార్లు పైన ఉద్యమం కొనసాగించారన్నారు. అలాంటి త్యాగమూర్తి సుందరయ్యకు మనం ఆయన బాటలోనే నడవాలని ఆయన ఆశయాన్ని ముందుకు,తీసుకు పోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు భయ్యా రాము, బత్తుల గోపాలరావు ,మురళి, వీరన్న ,హనుమంతు ,శ్రీనివాసు , ప్రదీప్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు

## మణుగూరుకు నూతన తాహసిల్దారుగా- అద్దంకి నరేష్



తొలిఅడుగు, మణుగూరు, మే 19 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు నూతన తాహాసిల్దారుగా నిన్న జరిగిన జిల్లా రెవిన్యూ అంతర్ బదిలీలలో అద్దంకి నరేష్ నియమితులయ్యారు.గత కొంతకాలంగా మణుగూరులో అసైన్డ్ భూముల భూ దందాలో ప్రభుత్వ భూములు అక్రమాలకు గురికావడం పోలీస్ కేసులు నమోదు కావడంతో జిల్లా కలెక్టర్ సీరియస్ గా పై విషయాలపై దృష్టి సాగడంతో ఒకే మాసంలో తాహసిల్దార్ బదిలీ కాగా మరొక నూతన తాసిల్దార్ రావడం ఆయన కూడా నెలరోజులు తిరగకముందే రాష్ట్రవ్యాప్తంగా తాహాసిల్దార్ల బదిలీలలో బదిలీ కావడం జరిగింది. తిరిగి నిన్న జిల్లా తాహసిల్దార్ ల అంతర్ బదిలీలలో అద్దంకి నరేష్ ను మణుగూరుకు బదిలీ చేయడం జరిగింది. మణుగూరు ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వ అవసరాలకు వినియోగించే దిశగా ప్రభుత్వ భూ అక్రమాల దారులపై కఠిన చర్యలకు సైతం వెనుకాడకుండా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడే విధంగా నిక్కచ్చిగా ముక్కుసూటిగా వ్యవహరించే తాహాసిల్దార్ ను నియమించడంతో రానున్న రోజుల్లో భూదందా పైరవీకారులకు అడ్డుకట్ట వేసే విధంగా జిల్లా రెవెన్యూ పాలన యంత్రాంగం మణుగూరుపై దృష్టి పెట్టడంతో అసైన్డ్ భూముల అక్రమణదారుల గుండెల్లో రైలు పరిగెత్తుతున్నాయి ఎప్పుడు ఏమవుతుందో అని రాజకీయ నాయకుల పంచన చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

బహుప్రాయోజితాలు.. తేనెటీగలు

భూమి మీద బతికే హక్కు మానవులకు ఎంత ఉందో, మిగతా జీవులకు కూడా అంతే ఉంది. మనిషి తన కోసమే జీవిస్తా డు. కానీ మిగతా జీవరాశులు అవి జీవిస్తూ సహచర ప్రాణులకు జీవనాధారంగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని జీవులు ప్రత్యేకించి, తమ కోసం కాకుండా మానవులకు మిక్కిలి ఉపయోగార్థమే జీవిస్తాయి. అలాంటి వాటిల్లో ముఖ్యమైనవి తేనెటీగలు. వాటిని కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రకృతి వరప్రసాదాల్లో తేనె ఒకటి. ఎలాంటి కల్తీకి లోనుకానిది, బలవర్ధక ఆహారం కూడా. స్వచ్ఛ మైన తేనె ఆరోగ్య ప్రదాయిని. తేనె వాడకం ఈ నాటిది కాదు. అనాది నుంచి కూడా వాడుకలో ఉంది. శిలాయుగం చివర్లోనే అడవి తేనె సేకరణ జరిగిందని చెప్పడానికి ఆధారాలున్నాయి. సుమారు పది వేల సంవత్సరాల మొదలు, యాభై వేల సంవత్సరాల ముందునుంచి తేనె మాధుర్యాన్ని చవి చూస్తూ ఉన్నారని చెప్పవచ్చు. స్పెయిన్‌లోని వలెన్సియా అనే ప్రాంతంలోని గుహలో అడవి తేనె వేటకు సంబంధించిన చిత్రాలున్నాయి. ఇవి 8 వేల సంవత్సరాల నాటివని చారిత్రకులు నిర్ధారించారు కూడా. తేనెలో కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, పొటాషియం, జింక్, సల్ఫర్, సోడియం, సిలికాన్ వంటి ఖనిజ లవణాలు, థైమీన్, రిబోఫ్లావిన్, పైరిడాక్సిన్, పాంటోథెనిక్ యాసిడ్, నికోటెనిక్ యాసిడ్... లాంటి విటమిన్లూ పుప్పొడి ద్వారా చేరిన ప్రోటీన్లూ అమైనోఆమ్లాలూ ఎంజైములూ ఉంటాయి. తేనె సంపూర్ణ పోషక పదార్థమని, తిరుగులేని ఔషధ గుణాలు కలిగి ఉన్నదని తెలుసుకున్నాక దాని వాడకం అధికమైంది. తేనెలో నాలుగు రకాలు ఉన్నాయి – పట్టు తేనె, పుట్ట తేనె, కర్ర తేనె, తొర్ర తేనె. పట్టు తేనె ఈగలు పెద్దవిగా ఉండి, సాధారణంగా చెట్ల కొమ్మలకు, నగరాల్లో ఇళ్ళ పై కప్పులకు తెరలను నిర్మించుకుంటాయి. పుట్ట తేనె ఈగలు అడవుల్లో తమ తెరను గుహల్లోను, చీమల పుట్టల్లోనుబీ కర్ర తేనె ఈగలు చిన్నవిగా ఉండి చెట్ల కొమ్మలకు తమ చిన్న తెరను నిర్మించు కుంటాయి. తొర్ర తేనె ఈగలు అడవుల్లో చెట్ల తొర్రల్లో నిర్మించు కుంటాయి. పట్టు తేనె రుచికి కొద్ది వగరుగా ఉంటుంది. మిగిలిన మూడు రకాల తేనెలు తీపిగా ఉంటాయి. తేనె రకాల్లో పుట్ట తేనె శ్రేష్టమని చాలా మంది భావిస్తారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లోవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. జీవావరణ వ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తించడమే ఈ రోజు యొక్క ఉద్దేశం. తేనెటీగలు ఆర్థికపరంగా మానవులకు సహాయ పడుతున్న ఉత్పాదక కీటకాలు. ఇవి పూల నుంచి మకరందాన్ని సేకరించి తేనెపట్టులో ఉంచి తేనెగా మారుస్తాయి. ఇవి సంతానోత్పత్తి కోసం తేనెపట్టును ఏర్పరచు కొంటాయి. తేనెటీగలు సాధారణంగా ఒక రాతికిగాని, భవనాలకు, చెట్టుకు తేనెపట్టును నిర్మిస్తాయి. ఒక్కొక్క తేనెతెట్టులో దాదాపు 50వేల తేనెటీగలు ఉండొచ్చు. ఒక్కొక్క తేనెపట్టులో మైనంతో చేసిన షడ్భుజాకారపు కక్ష్యలు అనేకం ఉంటాయి. రెండు రకాలుగా: 1. తేనెను, పుప్పొడి రేణువులను నిల్వ ఉంచేవి. 2. పిండ సంరక్షణకు ఉపయోగపడేవి. ఇవికాక రాణీ ఈగ కోసం పెద్ద కక్ష్య ఒకటి ఉంటుంది. తేనెటీగ ఆహారం దాచుకునే ఒక పద్దతే తేనె తయారయ్యే ప్రక్రియ. మొదట తేనెటీగల పువ్వుల నుంచి మకరందాన్ని తాగుతుంది. తర్వాత ఆ మకరందాన్ని తన తో పాటు తేనెసంచిలో మోసుకుని తీసుకు వస్తుంది. ఈ సంచి తేనెటీగల కడుపులో జీర్ణశయానికి వెలుపల ఉంటుంది. ముందుగా తేనెటీగ కడుపులో ఉన్నప్పుడే మకరందం తేనెగా మారుతుంది. మకరందంలో ఉండే చక్కెర పదార్థానికి రసాయనిక చర్య జరిగిన తర్వాత మధువులో ఉండే నీరు పూర్తిగా తీయ బడుతుంది. తేనెతుట్టెకు ఉన్న ద్వారాల వేడి లోపలికి ప్రవేశించడంతో ఈ నీరు పూర్తిగా అవిరైపోతుంది. దీని వల్ల తేనె చాలా కాలం నిల్వ ఉంటుంది. తేనెటీగ తేనెతుట్టెలో మకరందాన్ని తేనెగా మార్చుకుని దాచు కుంటుంది. ఒక్కోసారి తేనెటీగలకు పువ్వుల మకరందం లభించి నప్పుడు రకరకాల పురుగుల నుంచి చెట్ల నుంచి తియ్యటి ద్రవాలను సేకరిస్తుంటాయి. ఒక్క తేనెతుట్టె ఏర్పడడానికి కొన్నివందల తేనెటీగలు వేలసార్లు అటు ఇటు తిరుగు తుంటాయి. ఆహారం కోసం తేనెటీగలు ఎంతో కష్టపడు తుంటాయి. తేనెతుట్టె లోంచి తేనెను తీయడానికి రకరకాల పద్దతులను అనుసరి స్తుంటారు. తేనె పూర్తిగా పువ్వులపై ఆధారపడి ఉంటుంది. పువ్వులు ఎక్కువగా పూసేచోటే తేనె తుట్టెలు కనిపిస్తుంటాయి. తేనెకు మన ఆహార పదార్థాలలో ప్రాధాన్యత ఎంతో ఉంది. తేనెలో విటమిన్‌లు, ఎంజైమ్‌లు, ప్రోటీన్స్, ఆసిడ్, చక్కెర మొదలైనవి ఉన్నాయి. మకరందాన్ని బట్టి తేనె రంగు ఆధారపడి ఉంటుంది.పరాగ సంపర్క ప్రక్రియ మనం తినే పండ్లు, కూరగాయలు లేదా ధాన్యాలకు దోహదం చేస్తుంది. చెట్ల మొక్కల పుప్పొడి కణాలను ఒక మొక్క నుండి మరొక మొక్కకు రవాణా చేయడానికి తేనెటీగలు సహాయ పడతాయి. ఒక తేనెటీగ ఒకే పువ్వు మీద కూర్చున్నప్పుడు, పుప్పొడి కణాలు దాని పాదాలకు, రెక్కలకు అంటు కుంటాయి. అది మరొక మొక్కకు ఎగిరినప్పుడు, పుప్పొడి కణాలు ఆ మొక్కలోకి వెళ్లి దానిని సారవంతం చేస్తాయి, దీనివల్ల పండ్లు మరియు విత్తనాలు ఏర్పడతాయి. తేనెటీగలు వ్యవసాయానికి కూడా ఇతోధిక సహకారం అందిస్తు న్నాయి. ప్రపంచ వ్యవసాయంలో 70 శాతం కీటకాలు – పురుగులపై ఆధారపడి ఉన్నాయి. తేనెటీగ ఎలాంటి వ్యాధికారక బాక్టీరియా లేదా వైరస్ ను వదలదు. నేడు తేనెటీగల లాంటి చిరు కీటకాలు వివిధ కారణాల వల్ల ప్రాణాలు విడుస్తున్నాయి. రసాయనాల వాడకం, కాలుష్యం, ముఖ్యంగా నెట్వర్క్ ల లాంటి మరెన్నో కారణాలతో మానవుని విపత్కర వింత చర్యలకు బలి అవు తున్నాయి. క్రమేపీ కనుమరుగై పోతున్నాయి.... మనం తినే వంద రకాల ఆహార పదార్థాల్లో సుమారు డెభ్బైపదార్థాలు కేవలం తేనెటీగల వల్ల కలిగే మొక్కల పరాగ సంపర్కం వల్లే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రాణాన్ని ప్రసాదించే చిరు జీవులను మన చేతులారా మనమే నాశనం చేసుకోడం బాధాకరం. తేనెటీగలు, తుమ్మెదలు, తూనీగలు తదితర కీటకాలను 'పాలినేటర్స్' అని అంటాము.. పొలాల్లో ఉపయోగించే హానికార రసాయనాలు, వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, కరువు, కీటకాల నివాసాలను రూపుమాపడం తదితర కారణాల వల్ల పాలినేటర్స్ అనూహ్య స్థాయిలో మత్యువాత పడుతున్నాయని కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలు పూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా,. పొద్దు తిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దోహద పడుతుంది. తేనెటీగల పెంపకం వ్యవసాయాధార పరిశ్రమ. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుండడంతో, తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా భావిస్తారు. తేనెటీగల పెంపకం నుంచి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ముఖ్యమైనవి. రైతులు అదనపు ఆదాయం కోసం తేనేటీగల పెంపకాన్ని చేపట్టవచ్చు. తేనెటీగలను పొలంలో లేదా ఇంటివద్ద పెట్టెలలో పెంచవచ్చు.

# ఘన చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం..


- ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్ముతున్న " వర్గల్ క్షేత్రాలు "
- శ్రీ విద్యాధరి క్షేత్రంతో 30 ఏళ్లుగా అనుబంధం
- జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ విద్యాధరి అమ్మవారు
- ఎంపీలు ఈటల రాజేందర్, మాధవనేని రఘునందన్ రావు



తొలిఅడుగు, గజ్వేల్, మే 19 : వర్గల్ క్షేత్రాలు ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్ముతున్నట్లు ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, శ్రీ విద్యాధరి క్షేత్రాలను ఎంపీ రఘునందన్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో కలిసి దర్శించుకోవడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన శ్రీ వేణుగోపాల స్వామి క్షేత్ర బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని స్పష్టం చేశారు. అయితే 800 ఏండ్ల ఘన చరిత్ర కలిగిన ఈ ఆలయం చారిత్రాత్మక చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. భక్తులు, దాత టేకులపల్లి రాంరెడ్డి కృషి, సహకారంతో పూర్వవైభవం సంతరించుకోవడం హర్షదాయకమని అన్నారు. ఎంతో మహత్యం కలిగిన పుణ్యక్షేత్రాలకు వర్గల్ కొలువుదీరిందని చెప్పారు. అలాగే వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంతో 30 ఏళు ్లగా తనకు ఎంతో అనుబంధం ఉందని, శంభుగిరి కొండలపై కొలువుదీరిన శ్రీ విద్యాధరి అమ్మవారు లక్షలాదిమంది భక్తుల కొంగుబంగారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. బాసర పుణ్యక్షేత్రం తరహాలో రూపుదిద్దుకుంటున్న ఈ క్షేత్రం లక్షలాది మంది చిన్నారులకు జ్ఞానాన్ని ప్రసాదిస్తూ, అక్షరాలు నేర్పిస్తూ గొప్పగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా చిన్నారులకు ఓనమాలు నేర్పిస్తూ జ్ఞానవంతులుగా తీర్చిదిద్ది చక్కటి విద్యను ప్రసాదిస్తున్న శ్రీ విద్యాధరి ఆలయం అనతికాలంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిందని చెప్పారు. లక్షలాదిమంది భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న ఈ ఆలయం తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ కోవెలగా నిలుస్తుండడంలో బ్రహ్మశ్రీ, చంద్రశేఖర శర్మ సిద్ధాంతి కృషి వెలకట్టలేనిదని వివరించారు. కాగా మొదటగా ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలకడంతో పాటు శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, మాజీ అధ్యక్షుడు బాల్రెడ్డి, సీనియర్ నాయకులు రాంరెడ్డి, నాయకులు మహిపాల్ యాదవ్, జలిగమ శంకర్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- అన్నదాతలకు న్యాయం చేయాలి - కలెక్టర్ కు సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి వినతి



తొలిఅడుగు, మణుగూరు, మే 19 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజక వర్గం పరిధిలో ఇటీవలి కురిసిన అకాల వర్షాల వలన తడిచిన ధాన్యాన్ని తరుగుదల లేకుండా రైతుల నుండి వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన కలెక్టరెట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవిమాట్లాడుతూ మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, ఐ కేపి, సహకార సంఘాల ద్వారా ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి సత్వరమే కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, కొనుగోలును వేగంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కోసం రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మరో వైపు మిల్లర్లు తరుగు పేరుతో క్వింటాల్‌కు రెండు నుంచి 4కిలోల వరకు తగ్గిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. తను చేసిన విజ్ఞప్తి కి స్పందించిన కలెక్టర్ ధాన్యం కొనుగోలను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు న్యాయం చేస్తామని, అలాగే అన్ని కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని,48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంట వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించాని ఆయన చెప్పారు. గతంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని ప్రారంభించకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రవి విమర్శించారు

# రవితేజ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అరటి పండ్లు పంపిణీ



తొలిఅడుగు, జనగామ, మే19 : రాపోలు రవితేజ జన్మదినం సందర్భంగా తల్లితండ్రులు తమ్ముడు రాపోలు ప్రకాష్ రాపోలు నిర్మల రాపోలు ఆదిత్య మరియు స్నేహితులు ఆలేరు పట్టణంలో నీ ప్రభుత్వ ఆసుపత్రిలో బస్టాండ్లో గోశాలలో అరటి పండ్లు లస్సి బిస్కెట్లు పంపిణీ చేసి ఘనంగా రాపోలు రవితేజ స్మరించుకున్నారు ఈ ఈ సేవా కార్యక్రమంలో బంధువులు స్నేహితులు , రాము, నవీన్, హరీష్, వినయ్, సంజయ్, అజయ్, లతీఫ్, నిఖిల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ

తొలిఅడుగు, జనగాం, మే 19 : సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ మహేందర్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ తాండ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రమాణాలు మెరుగుపరుచుటకు తాండ అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి. సంవత్సరానికి కోటి రూపాయలు ప్రతి ప్రతి గ్రామ పంచాయతీకి కేటాయించాలి గిరిజన రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ. 10వేలు చొప్పున సంవత్సరానికి రెండు పర్యాయాలు వ్యవసాయ సీజన్ లోనే సకాలంలో ఇవ్వాలి నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు సబ్సిడీపై సరఫరా చేసి గిరిజన రైతులను ఆదుకోవాలి పై డిమాండ్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ.... ఈరోజు సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావత్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ బిక్షపతి, నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు తేజావత్ మోహన్ ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ ప్రకాష్ నర్మెట్ట మండల అధ్యక్షులు బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## భారీగా గొర్రెలు మృత్యువాత సందర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటానని బాధితులకు భరోసా





తొలిఅడుగు, ధర్మారం, మే 19 : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో అస్వస్థకు గురై గత రెండు రోజులుగా శుక్ర వారం నుండి మృత్యువు వాత పడుతున్న గొర్రెలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మందల వద్దకు వెళ్లి పరిశీలించారు అనంతరం జిల్లా పశువైద్యాధికారి మండల పశు వైద్యాధికారులతో జరుగుతున్న ట్రీట్మెంట్ ను అడిగి తెలుసుకున్నారు అనంతరం జిల్లా కలెక్టర్ తో జాయింట్ డైరెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడి బాధితులకు తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు నేటి వరకు 96 గొర్రెలు మృత్యువాత పడ్డాయి, మరో 20 గొర్రెలు తీవ్ర అస్వస్థకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని గొర్రెల పెంపకం దారులు ఆందోళన చెందుతున్నారు,గొట్టెల కాపర్లు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొమ్ము కనకయ్య 18 కొమ్ము రాజేశం22, రేచవేని మల్లేశం18, సమ్మెడ కొమురయ్య19, దాడి నాగయ్య18,- ఇతర 1 గొట్టెలు, మృత్యువాత పడ్డాయని తెలిపారు పెద్ద గొర్రెపోతులు గొర్రెలు అన్నీ కలిపి 15 లక్షల రూపాయల విలువగల సొమ్మును కోల్పోయామని బాధితులు ఎమ్మెల్యే గారికి మొరపెట్టుకున్నారు మిగతా ఉన్న గొర్లు కూడా ప్రమాదంలో ఉన్నట్టుగా ఆందోళన చెందుతున్న గొట్టెల గొర్రెలను ప్రభుత్వ వైద్యాధికారులు దగ్గరుండి ట్రీట్మెంట్ చేస్తున్నారు గొర్రెల కాపరులు,సుమారు 500 గొట్టెలను పెంపకం చేస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ యాదవ సంఘం నాయకులు అండగా నిలబడ్డారు ప్రభుత్వపరంగా తొందరగా స్పందించి హామీ ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపిన యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, రాష్ట నాయకులు సిలారపు పర్వతాలు యాదవ్,గొర్రెల పెంపకం దారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్,బసంత నగర్ సతీష్, బొమ్మరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు రాదారపు లింగయ్య, గౌరవ అధ్యక్షులు సంధినేని కొమరయ్య,రేషవేణి మహేష్, సంకరి నర్సింగం,మదన్ మోహన్,ఆవుల కుమారస్వామి,యువజన నాయకులు నాగరాజు,యాదవ సంఘం నాయకులు ఉండగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్,మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, మాజీ ఎంపీపీ కొడారి అంజన్న, ఎఎంసీ మాజీ చైర్మన్ కొత్త నరసిహాలు,సొగల తిరుపతి, ఓరం చిరంజీవి, జనగామ తిరుపతి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అన్యాయం..

- కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్ల ప్రాధాన్యత
- లబ్ధిదారుల జాబితాపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలో కలెక్టర్‌ను కలిసిన నాయకులు, కార్యకర్తలు



తొలిఅడుగు, జనగామ, మే19 : జనగామ నియోజకవర్గానికి ప్రభుత్వం నుంచి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది. అయితే ఇందులో ఎక్కువ భాగం ఇండ్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకే కేటాయించారు. మొదటి లబ్ధి దారుల జాబితాలో (%ా%1) స్థానిక ఎమ్మెల్యే కొటా కింద ఇచ్చే 40% ఇండ్లు ప్రభుత్వం ఇస్తానని చెప్పింది. కానీ మొదటి లిస్ట్ లో ఇండ్లు కేటాయిం చలేదు. దీంతో జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచ నల మేరకు సోమవారం జనగామ మాజీ మార్కెట్ చైర్మన్ బలిదే విజయ సిద్ది లింగం, మండల నాయ కులు బైరగోని యాదగిరి గ్రామ స్థాయి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి జిల్లా కలెక్టర్ కు ఈ విషయాన్ని వివరించారు. మొత్తం లబ్ధిదారుల లిస్ట్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ఎక్కువగా ఇండ్లు కేటాయించినట్టు పేర్కొన్నారు. వెంటనే కలెక్టర్ సానుకూలంగా స్పందించి, వెంటనే కొత్త లబ్ధిదారుల లిస్ట్ తయారు చేసి, ఎమ్మెల్యే కొటా కింద మంజూరైన 40% ఇండ్లు చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


## బాల్యమిత్రునికి ఆర్థిక సహాయం అందించిన తోటి మిత్రులు:



తొలిఅడుగు, కల్వకుర్తి, మే 19 : నియోజకవర్గం (అమనగల్ )మే 19: అమనగల్ మండలం మేడిగడ్డ తాండ గ్రామ పంచాయతీ దయ్యాలబోడు తాండ కి చెందిన వినోద్ అనారోగ్యం తో బాధపడుతున్న హైదరాబాద్ లో హాస్పిటల్ లో చికిత్స పొందుతూన వినోద్ కుటుంబని తన మిత్రులు పరమశించారు. తమ వంతుగా తోటి మిత్రునికి 16000/-లు వినోద్ కుటుంబ సభ్యులకు అందించి మీకు మేం అండగా ఉంటాము అని భరోసా ఇచ్చారు.

## ఎడవల్లి సన్నీతెలంగాణ రాష్ట్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఇటుక రాజన్న ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత

తొలిఅడుగు, జనగామ, మే19: గ్రేటర్ హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఇటుక రాజన్న ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత ఎడవల్లి సన్నీకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చాలా ఆనందంగా ఉందని ఇన్ని రోజులు నేను చేసిన కృషికి తగ్గట్టు నన్ను గుర్తించి నాకు ఈ దళితరత్న అవార్డుని ఇచ్చిన పెద్దలకి నా తోటి పాటు ఉంటు నన్ను ప్రోత్సహించిన నా శ్రేయోభిలాషులకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## ఈ కార్యక్రమం రామాయణ ఇతిహాసాలను ప్రతిబింబిస్తుంది



తొలి అడుగు, షాద్ నగర్, మే 19 : పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ చేతుల మీదుగా వీరహనుమాన్ విజయయాత్ర పోస్టర్ ఆవిష్కరణ మరియ ఆహ్వానించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్తు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో లో ప్రతి సంవత్సరం విశ్వహిందు పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీరహనుమాన్ విజయ యాత్ర ని ఈసారి కూడా మే 22 గురువారం సాయంత్రం 4:00 గంటలకు షాద్ నగర్ లోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుండి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీకే అరుణమ్మ మాట్లాడుతూ షాద్నగర్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర లో ప్రతి హిందువు కుటుంబ సమేతంగా విచ్చేసి యాత్ర లో పాల్గొనాలని, హనుమాన్ జన్మోత్సవాన్ని హిందువులందరు లంకా దహనం లో హనుమంతుల వారి శక్తి సమర్థ్యలకు నిదర్శనం గా వీర హనుమాన్ విజయం గా జరుపుకుంటామని ఈ కార్యక్రమం రామాయణ ఇతిహాసాలను ప్రతిబింబిస్తుందని కావున ప్రతి ఒక్క హిందూ యువకుడు తమ బాధ్యతగా ఈ కార్యక్రమం లో పాల్గొని వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ హిందూ యువతకు పిలుపు నిచ్చారు..

## కమ్యూనిస్టుగా నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నతుడు సుందరయ్య

- సుందరయ్య జీవితం-నేటి యువతకు ఆదర్శం
- సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి




తొలిఅడుగు, జనగామ, మే19 : అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం దేశంలో అన్ని వర్గాల వారికి ఆదర్శమని కమ్యూనిస్టుగా నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నతుడు సుందరయ్య గారిని మోకు కనక రెడ్డి అన్నారు సోమవారం సిపిఎం జనగామ పట్టణ కార్యాలయంలో సుందరయ్య గారి 40వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన కార్యక్రమానికి జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనకా రెడ్డి మాట్లాడుతూ సుందరయ్య జీవితం ఒక కమ్యూనిస్టులకే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని ఆయన సమాజంలోని కుల వివక్షత అంటరానితనం చూసి చలించిపోయారన్నారు అసమానతలను లేని అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారన్నారు. ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైందని. పిల్లలు పుడితే ఉద్యమానికి దేశానికి సేవ చేయలేనని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. సుందర వెంకటరామిరెడ్డి పేరును సుందరయ్యగా మార్చుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన అత్యంత నిరండంబర జీవితం గడిపారని అందుకు ఉదాహరణ పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లేవారని. నేటి తరానికి ఆయన జీవితం ఎంతో ఆదర్శమని వారన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం తన ఇంటి నుంచి 15 ఏళ్ల వయసులోనే ప్రారంభించి నెల్లూరు జిల్లాకు ఆదర్శవంతంగా నిలిచారని తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న సమయంలో సుందరయ్య నిర్వహించిన పాత్ర చరిత్ర పుట్టల్లో నిలిచిపోతుందన్నారు. వారి స్ఫూర్తితో సిపిఎం శ్రేణులు పోరాటపటిమను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం నాయకులు సిద్ధిరాల ఉపేందర్ అజ్మీరా సురేష్ నాయక్ మల్లేష్ రాజ్ మాదాసి సుధాకర్ ముప్పట్ల జయ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట్ నియోజకవర్గంలో ఇందిర సౌర గిరి జల వికాస పథకాన్ని ప్రారంభించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి..

**- కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు..**





తొలి అడుగు, షాద్ నగర్, మే 19 : అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిపుత్రుల సంక్షేమం కోసం ఇందిర సౌర గిరి జల వికాస పథకాన్ని ప్రారంభించారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గిరిజన జల వికాసం పథకానికి రూ. 12,600 కోట్ల నిధులు కేటాయించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గిరిజనులకు ఆర్వోఎస్ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 2.10 లక్షల మంది గిరిజన రైతులకు చెందిన 6 లక్షల ఎకరాలకు విద్యుత్, సాగునీటి సౌకర్యం తో పాటు పండ్ల తోటలను ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకాన్ని గిరిజన సంక్షేమ శాఖ,వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,సీతక్క,పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వర రావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,మల్లు రవి,ఉమ్మడి మహబూబ్ నగర్ శాసన సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆలయ శిఖర సంప్రోక్షణ..

**- పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా..**





తొలి అడుగు, షాద్ నగర్, మే 19 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాసులు గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గందేశంకర్ మరియు కోశాధికారి పోలా శశిధర్ , కల్వ మాణిక్యం, శివ కరుణాకర్, వినోద్, ప్రవీణ్,ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఏం సాని శ్రీనివాసులు, పలభట్ల పాండు రంగం, పెద్ది రామ్మోహన్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ , దండు రామ్మోహన్ గడ్డం నందకిషోర్ దండు శ్రీనివాస్, పలబట్ల శివకుమార్, గడ్డం ఆంజనేయులు చెరుకుపల్లి సురేష్, గుంత సత్యనారాయణ, గజవాడ యశ్వంత్ రాజ్, దండు నవీన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపైన వడ్లు అరోబోస్తే కఠిన చర్యలు

**- హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి**



తొలిఅడుగు, హుజురాబాద్, మే 19 : రైతులు రోడ్లపైన ధాన్యం అరబోయవద్దని, రైతులు సహకరించుకుంటే కేసులు తప్పవని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా హుజరాబాద్ లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే రైతులు ప్రమాదాలకు కారణం కావద్దని రైతులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రైతులు రోడ్డుపై దాన్యం ఆరబోయకుండా సహకరించాలని ఆయన కోరారు. రోడ్లపైధాన్యం నిల్వ చేయడంతో రాత్రివేళలో. వాహనదారులు అదుపుతప్పి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో రైతులు కల్లాల వద్ద ధాన్యాన్ని అరపోసుకోవాలని కోరారు. ఇప్పటికైనా రైతులు రోడ్లపై ధాన్యం అరబోయకుండా సహకరించాలని కోరారు. ఎవరైనా రైతులు రోడ్లపై దాన్యం ఆరబోస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. రైతులపై పోలీసులకు గౌరవం ఉందని ఆ గౌరవాన్ని రైతులు కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ద్విచక్ర వాహనాలను ఢీకొన్న బోలెరో వాహనం



తొలిఅడుగు, బూర్గంపాడు, మే 19 : బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ వద్ద ఆగి ఉన్న ద్విచక్ర వాహనాలను అతివేగంగా వెళుతున్న బొలోరో వాహనం ఢీకొట్టింది. కాగా వాహనాలు మీదగా వెళ్లడం జరిగింది. ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. ఈ ప్రమాదంలో వాహనాలు ధ్వంసం అయ్యాయి ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## అప్పుల ఊబిలో జెన్‌కో

తొలిఅడుగు, రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ(జెన్‌కో) అప్పుల ఊబిలో కూరుకుపోయింది. బొగ్గు అందించే సంస్థలకు, సరఫరా చేసే కంపెనీలకు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని స్థితికి చేరుకుంది. జెన్‌కో నుంచి విద్యుత్‌ను వాడుకుంటున్న డిస్కంలు నిధులను మాత్రం సక్రమంగా చెల్లించడం లేదు. దీంతో అప్పులతోనే సంస్థను నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావం విద్యుత్ ఉత్పత్తిపై పడుతోందని అధికారులు చెబుతున్నారు. సుమారు రూ. 30 వేల కోట్ల వరకు జెన్‌కో అప్పుల్లో ఉంది. రాష్ట్రంలో మూడు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. విజయవాడలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ ప్లాంట్(ఎన్‌టిటిపిఎస్), నెల్లూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్(ఎస్‌డిఎస్‌టిపిపి), కడపలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్(ఆర్‌టిపిపి) ఉన్నాయి. వీటికి తెలంగాణలోని సింగరేణి, ఒడిశాలోని మహానది బొగ్గు గనుల నుంచి బొగ్గు రావాలి. రైల్వే లైన్ల ద్వారా, షిప్‌ల ద్వారా గానీ బొగ్గు చేరుతోంది. ఈ సరఫరా చేసే కంపెనీలకు జెన్‌కో వేల కోట్లలో బకాయిలు ఉంది. ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో బకాయిలు పెట్టలేదని అధికారులు చెబుతున్నారు. కోల్ కంపెనీలతో పాటు గనుల నుంచి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు కూడా పెద్ద మొత్తంలో బకాయి పడింది. దీంతో ప్లాంట్లకు చేరాల్సిన బొగ్గు ఆలస్యమవుతోంది. నెల్లూరులోని కృష్ణపట్నం పోర్ట్ నుంచి ఆర్‌టిపిపికి సరఫరా చేసే ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు సుమారు రూ. 200కోట్ల వరకు జెన్‌కో బకాయి పడి ఉంది. ఈ బకాయి పేరుకుపోవడంతో ఆ కాంట్రాక్టర్ సరఫరా నిలిపివేశారు. దీంతో ఆర్‌టిపిపికి సరఫరా తగ్గడంతో ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు అడుగంటిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో కనీసం 15 రోజులకు సరిపడా బొగ్గు నిబంధనల ప్రకారం ఉండాలి. ఎన్‌టిటిపిఎస్‌లో 10 రోజులకు, ఎస్‌డిఎస్‌టిపిఎస్‌లో 6 రోజులకు సరిపడ బొగ్గు ఉంది.ఆర్‌టిపిపిలో ఒక్క రోజుకు కూడా సరిపోయే బొగ్గు లేకపోవడం గమనార్హం. ఈ ప్లాంట్‌లో మొత్తం ఆరు యూనిట్లు ఉన్నాయి. 210 యూనిట్లు 5తో పాటు 600 యూనిట్ ఒకటి ఉంది.ఒక రోజుకు 28,500 మెట్రిక్ టన్నుల బొగ్గు ఇక్కడ అవసరం. కానీ అక్కడ కేవలం 17,109 మెట్రిక్ టన్నులు మాత్రమే అందుబాటులో ఉంది. గనుల నుంచి వచ్చిన బొగ్గును కోల్ స్టోరేజ్‌లో ఉంచి ప్లాంట్లలో వాడతారు. కానీ బొగ్గు లేకపోవడంతో వచ్చింది వచ్చినట్లే నేరుగా ఉపయోగిస్తున్నారు. ప్లాంట్ అధికారులు మాత్రం రైల్వే ర్యాకులు వస్తున్నాయని, బొగ్గు పరిస్థితి మెరుగుపడుతుందని చెబుతున్నారు. కొరత వల్ల ప్లాంట్‌లో ఉత్పత్తి కూడా తగ్గింది. ప్లాంట్ సామర్థ్యం 1650 మెగావాట్లు కాగా శనివారం 900 మెగావాట్ల ఉత్పత్తే వచ్చినట్లు సమాచారం.

## త్వరలో కొత్త రూ.20 కరెన్సీ నోట్లు

తొలిఅడుగు, మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ. 20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ. 20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. ”రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ. 20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది” అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ. 20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్‌బిఐ అధినాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.






# ఆంక్షలు ఉన్నా....

# అర్ధరాత్రులు అగని దందాలు


- దుకాణం ముందు తాళాలు... వెనుక యధావిధిగా దందా
- సిపి ఆదేశాలు నీరుగారుస్తున్న కింది స్థాయి అధికారులు , సిబ్బంది

తొలిఅడుగు, నిజామాబాద్ ప్రతినిధి, మే 19 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అర్ధరాత్రులు తెరిచి ఉంచుతున్న హొటళ్ళు , చాయ్ దుకాణాలు, పాన్ షాప్ లపై పోలీసులు విధించిన ఆంక్షలు మళ్ళీ మొదటికి వచ్చింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బాధ్యతలు తీసుకున్న తర్వాత నగరంలో అర్ధరాత్రులు తెరిచి ఉంచుతున్న దుకాణాలపై సీరియస్ గా దృష్టి సారించారు. రాత్రి 10 గంటల తర్వాత హొటళ్ళు,చాయి దుకాణాలు , పాన్ షాప్ లు తెరిచి ఉంచిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. దుకాణ యాజమానులకు కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష సైతం విధిస్తుంది. దీంతో దుకాణదారులు రాత్రి 10 దాటితే దుకాణాలను మూసి వేస్తున్నారు. అయితే కొందరు దుకాణాలు మాత్రం దుకాణ సముదాలకు ముందుభాగం తాళాలు వేసి వెనుక వైపు నుంచి తమ దందాను యదేచ్ఛగా నడుపుకుంటున్నారు. నగరం నడిబడ్డులోని ఓ ఫేమస్ బిర్యానీ నిర్వాహకులు బిర్యానీ ప్యాకెట్లను హొటల్ కు 50 అడుగుల దూరంలో అడ్డా వేసి మరీ విక్రయాలు జరుపుతున్నారు. అర్ధరాత్రి యువకులు బిర్యాని కోసం రావడంతో వారు బిర్యానీ ప్యాకెట్లను ఓ సంచిలో వేసుకొని వారికి సరఫరా చేస్తున్నారు. రాష్ట్రపతి రోడ్డులో మరో బిర్యాని యజమానులు దుకాణానికి తాళం వేసి రోడ్డుపై నిలబడి బిర్యానీ కోసం వచ్చిన వారికి హొటల్ పక్క సందులో విక్రయాలు జరుపుతున్నారు. ఇక చాయ్ హొటల్ నిర్వాహకులు అర్ధరాత్రులు చాయ్ విక్రయాలు జరుపుతున్నారు. గాంధీ చౌక్, నెహ్రూ పార్క్, మైనార్టీ ప్రాంతాలలో అర్ధరాత్రి యువకులు చాయ్ అమ్ముతున్నారు. నగరంలోని బైపాస్ ప్రాంతంలో ఓ ఫేమస్ చాయ్ దుకాణదారుడు దర్జాగా రోడ్డుపైనే సిగరెట్లు, చాయ్ విక్రయాలు జరుగుతున్నాడు. రాత్రి 10 అయితే చాలు ఆ హొటల్ వద్ద కనీసం 20 నుంచి 50 మంది వరకు యువకులు ఉంటారు. అయితే అక్కడికి వచ్చిన పోలీసు వాహనాలు మాత్రం వారిని వారించకపోవడం విశేషం. పోలీస్ వాహనాలు 100 మీటర్ల దూరం నుంచి తమ సైరన్ ను మోగించడంతో చాయ్ దుకాణ నిర్వాహకులు అలర్ట్ అయి విక్రయలు నిలిపివేసి దూరంగా నిలబడుతున్నారు. ఆ ప్రాంతంలో రెండు పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతున్నప్పటికీ యువకులు అక్కడే ఉండడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. ఆ హొటల్ నిర్వాహకుడు పోలీసులను మేనేజ్ చేస్తున్నాడనే ధైర్యంతోనే అక్కడ యువకులు అర్ధరాత్రులు వస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇక పాన్ షాప్ నిర్వాహకులు రాత్రి 10 గంటల తర్వాత ఓ పెద్ద బ్యాగు నిండా పాన్ లు ఉంచుకొని యదేచ్ఛగా విక్రయాలు జరుగుతుండడం సినిమా లోని సీన్ లను తలపిస్తుంది. పాన్ షాప్ కు 10 మీటర్ల దూరంలోనే పాన్ షాప్ నిర్వాహకులు కాలేజీ యువకుడులా బ్యాగు వేసుకుని అక్కడికి వచ్చిన యువకులకు పాన్లో అందించడం విశేషం. ఇదంతా నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో విక్రయాలు జరుపుతుండడం విశేషం. మొన్నటి వరకు దుకాణ యాజమాన్యాలపై పోలీసులు కేసులు నమోదు చేసి, జరిమానాలు ,జైలుకు పంపించడంతో వెనక్కి తగ్గినట్లే తగ్గినా మళ్లీ విక్రయాలు జరుపుతున్నారు. ఇటీవల నగరంలోని మైనార్టీ ప్రాంతంలో రాత్రి చాయ్ హొటల్ వద్ద ఘర్షణ జరిగి పలువురు గాయపడిన విషయం తెలిసిందే. అర్ధరాత్రులు యువత బిర్యానీలు, సిగరెట్లు ,పాన్ ల కోసం తిరుగుతుండడం, కొన్ని ప్రాంతాలు యువకుల మధ్య ఘర్షణ చెలరేగడం తో పోలీస్ కమిషనర్ సీరియస్ గా తీసుకొని రాత్రి పది గంటలకు దుకాణాలను మూసివేసిన విషయం తెలిసింది. అయితే పోలీసులు నగరంలో ఆంక్షలు విధించినప్పటికీ దుకాణ నిర్వాహకులు దర్జాగా తమ దందాను కొనసాగించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పోలీసులకు విషయం తెలిసినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.





ఇటీవల దుకాణ నిర్వాహకులు తమ దందాలను 11 గంటల వరకు ఉంచాలని ప్రజాప్రతినిధుల ద్వారా చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై పోలీసు అధికారులకు సైతం వినతి పత్రంలో ఇస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు బాసు ఆంక్షలను కఠినంగా అమలు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.






## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..



తొలిఅడుగు, గత కొన్ని రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గాయి. బంగారం, వెండి ధరల్లో ప్రతి రోజు హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి. ఇటీవల లక్ష రూపాయలు దాటిన గోల్డ్ ధర.. ప్రస్తుతం దిగి వచ్చింది. మీరు బంగారం కొనాలని చూస్తే మే 19వ తేదీన బంగారం ధరల గురించి తెలుసుకోండి. సోమవారం బంగారం, వెండి ధరల్లో పెద్దగా మార్పు లేదు. స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. తాజాగా దేశీయంగా 22 క్యారెట్ల తులం గోల్డ్ ధర 87,190 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 95,120 రూపాయల వద్ద కొనసాగుతుంది. అలాగే వెండి ధర విషయానికొస్తే 96,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ87,190 ఉండగా, 24 క్యారెట్ల తులం ధర రూ.95,120 వద్ద ఉంది. ఇక ఢిల్లీ ధర విషయానికొస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,340 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,270 ఉంది. ఇక ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 87,190 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,120 ఉంది.గత కొన్ని రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గాయి. ప్రజలు బంగారంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా స్టాక్ మార్కెట్ వంటి ఎంపికలను ఇష్టపడతారు ఎందుకంటే వాతావరణం బాగున్నప్పుడు, ప్రజలు రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారు. దీనితో పాటు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి నెలకొంటుందనే ఆశ, భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత ముగిసిన వార్త కూడా బంగారం డిమాండ్‌ను ప్రభావితం చేశాయి. అంతేకాకుండా, డాలర్ ధర పెరుగుదల, స్టాక్ మార్కెట్ పెరుగుదల కూడా బంగారం మెరుపును తగ్గించాయి. అయితే, కొన్ని రోజుల క్షీణత తర్వాత, ఆ ధోరణి మళ్ళీ పెరుగుతోంది.

## బంగ్లా ఆంక్షలకు ప్రతి ఆంక్షలు

తొలిఅడుగు, భారత-బంగ్లాదేశ్ మధ్య వైరం ముదురుతోంది. ఆ దేశం నుంచి దిగుమతయ్యే రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ వస్తువుల దిగుమతులను భూమార్గం ద్వారా కాకుండా కోల్‌కతా లేదా ముంబై సమీపంలోని నవసేనా రేవుల ద్వారా మాత్రమే అనుమతిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత నూలు, బియ్యం దిగుమతులతో పాటు అనేక వస్తువులపై బంగ్లాదేశ్ ఇటీవల ఇదే తరహా ఆంక్షలు విధించింది. ఎవరైనా భారత ఎగుమతిదారు భూమార్గం ద్వారా బంగ్లాదేశ్‌కు సరుకులు ఎగుమతి చేయాలంటే ప్రతి కిలోమీటరుకు టన్నుకు 1.8 టాకాల చొప్పున ప్రత్యేక ఫీజు విధించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం బంగ్లా దిగుమతులపై ఈ ఆంక్షలు విధించింది. ఈ నిషేధం ప్రభావం మన దేశానికి బంగ్లాదేశ్ చేసే 42 శాతం (77 కోట్ల డాలర్లు) ఎగుమతులపై ఉంటుందని అంచనా. నిషేధం ప్రభావం ఈశాన్య రాష్ట్రాలు, దేశంలో ఇతర ప్రాంతాల్లో రెడీమేడ్ దుస్తులు తయారు చేసే దేశీయ ఎంఎస్ఎంఈలకు మేలు చేస్తుందని భావిస్తున్నారు. నిజానికి బంగ్లాదేశ్ చౌకగా చైనా నుంచి వస్త్రాలు దిగుమతి చేసుకుని వాటిని దుస్తులుగా మార్చి మన దేశానికి జీరో డ్యూటీతో ఎగుమతి చేస్తోంది. దీనికి చెక్ పెట్టాలని దేశీయ పరిశ్రమ ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు ఎప్పటి నుంచో ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. 'మేము ఎప్పటి నుంచో దీని గురించి అడుగుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం దేశీయ పరిశ్రమకు ఎంతో మేలు చేస్తుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం' అని దుస్తుల ఎగుమతి ప్రోత్సాహక మండలి (ఏఈపీసీ) జాతీయ వైస్ చైర్మన్ ఏ శక్తివేల్ అన్నారు. ఈ పరస్పర ఆంక్షలతో బంగ్లాదేశ్ అధికంగా నష్టపోతుందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ దేశ ప్రధాన ఎగుమతులైన దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను భూమార్గం ద్వారా కోల్‌కతా, లేదా ముంబైకి తరలించి విదేశాలకు ఎగువుమతి చేసేది. దీంతో ఈ రేవులు బంగ్లాదేశ్ సరుకులతో నిండిపోయి తమ సరుకులు నిల్వ చేసేందుకు కనీసం చోటు కూడా దొరకడం లేదని భారత ఎగమతిదారులు ఎప్పటి నుంచో ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. గత ఏడాది బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని పడగొట్టి మహ్మద్ యూనస్ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టాక అక్కడ భారత వ్యతిరేకత ప్రబలిపోయింది. దీంతో కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్‌పై ఆర్థిక యుద్ధాన్ని తీవ్రం చేస్తోంది.